నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

గురువారం 16 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 16, 2023

NALGONDA

పేజీలు : 12
PAGES


# పోడు భూముల్లో సాగు సంబురం

**గిరిజన రైతుల్లో ధైర్యం నింపిన సీఎం కేసీఆర్**

దామరచర్ల మండలంలో 532 మందికి పోడు పట్టాలు ఇచ్చిన ప్రభుత్వం

రైతు బంధు ఇవ్వడంతోపాటు పాత కేసుల ఎత్తివేత

సంతోషం వ్యక్తం చేస్తున్న గిరిజన రైతులు

5లో..



దామరచర్ల శివారులోని అటవీ భూమిలో సాగు చేసిన వరిని కోస్తున్న గిరిజన రైతు

**దశాబ్దాలుగా అటవీ భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన రైతుల కలను సీఎం కేసీఆర్ సాకారం చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం పోడు పట్టాలు ఇచ్చి వారికి భరోసా కల్పించారు. నిత్యం ఘర్షణలతో భయంగా సాగు చేసుకునే పరిస్థితి నుంచి వారికి విముక్తి కల్పించారు. పాత పోలీస్ కేసులు కూడా ఎత్తివేశారు. అంతే కాకుండా రైతుబంధు ఇచ్చి అండగా నిలిచారు. దామరచర్ల మండలంలో 532 మందికి చెందిన వెయ్యి ఎకరాలకు పోడు పట్టాలు వచ్చాయి. దాంతో కృష్ణా, మూసీ తీరంతోపాటు పలుచోట్ల గిరిజనులు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారు. తమకు జీవనాధారమైన భూములపై శాశ్వత హక్కు కల్పించి ఆదుకున్న సీఎం కేసీఆర్‌కు గిరిజనులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.**

*– దామరచర్ల, నవంబర్ 15*

# ఎన్నికల బరిలో 276 మంది

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

**ఉమ్మడి జిల్లాలో 79 మంది విత్‌డ్రా**

**పోటీలో అత్యధికంగా మునుగోడులో 39 మంది**

**అతి తక్కువగా దేవరకొండలో 13 మంది**

**ఒక్కో ఈవీఎంలో 16 మంది అభ్యర్థులకు ఛాన్స్**

**అంతకు మించిన చోట్ల అదనపు ఈవీఎంల వినియోగం**

**ఇక మరింత హోరెత్తనున్న ప్రచారం**

**సూర్యాపేటలో పటేల్ రమేశ్‌రెడ్డి ఉపసంహరణ రచ్చరచ్చ**

3లో..

అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల ఘట్టం ముగిసింది. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో బరిలో నిలిచిన తుది అభ్యర్థుల జాబితా వెల్లడైంది. ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్క్రూటినీ అనంతరం మిగిలిన 355 మంది అభ్యర్థుల్లో మొత్తం 79 మంది తాము పోటీ నుంచి తప్పుకొంటున్నామంటూ తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దాంతో మొత్తం 276 మంది తుది పోరుకు సిద్ధమయ్యారు. తుది జాబితా ప్రకారం మునుగోడులో అత్యధికంగా 39 మంది, అతి తక్కువగా దేవరకొండలో 13 మంది పోటీలో ఉన్నారు. అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే ఒకటి కంటే ఎక్కువ ఈవీఎంలను వినియోగించాల్సి ఉంటుంది. ఒక్కో ఈవీఎంలో 16 మంది అభ్యర్థులకే అవకాశం ఉన్న నేపథ్యంలో కొన్నిచోట్ల అదనపు ఈవీఎంలు తప్పవు. ఇక సూర్యాపేటలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పటేల్ రమేశ్‌రెడ్డి నామినేషన్ ఉపసంహరణ తీవ్ర గందరగోళానికి దారితీసింది. వాగ్వాదం, తోపులాటలు చోటుచేసుకున్నాయి. నేటి నుంచి ప్రచారం మరింత హోరెత్తనున్నది. ప్రచారానికి మరో 12 రోజులు మాత్రమే మిగిలి ఉంది.

– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ)

# రాజకీయ రంగులు మార్చే వారికి ఓటు అడిగే హక్కు లేదు

**రాజగోపాల్‌రెడ్డి మునుగోడుకు ఏం చేసిండో చెప్పాలి**

8లో..

**గట్టుప్పల్‌ను మండలంగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే..**

**శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి చేసి రుణం తీర్చుకుంటా**

**ప్రజలంతా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలి**

**మర్రిగూడ, గట్టుప్పల్ మండలాల్లో బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రచారం**



మర్రిగూడ మండలం దామెరభీమనపల్లిలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరించి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



# కేసీఆర్ కిట్.. సూపర్ హిట్

**ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు**

**72.36 శాతం మంది గర్భిణులు సర్కారు దవాఖానలకే..**

**ఇప్పటి వరకు 72,695 కేసీఆర్ కిట్లు పంపిణీ**

5

**అమ్మఒడి పథకం కింద రూ.90 కోట్ల లబ్ధి**

**ప్రైవేట్ ఆస్పత్రుల్లో తగ్గిన కాన్పులు**

# కమీషన్ల రెడ్డితో గోస పడ్డ నల్లగొండ

**నిత్యం హైదరాబాద్‌లో ఉండేటోడు ఏం అభివృద్ధి చేస్తడు**

**20ఏండ్లుగా ప్రజలు అవకాశమిచ్చినా ఎందుకు అభివృద్ధి చేయలేదు**

3లో..

**కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంట్ చీకట్లు**

**మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా**

**కనగల్ మండలంలో బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రచారం**





కనగల్ మండలం జి.యడవెల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి.. హాజరైన జనం